





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 14 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3


# రెండో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### అడిషనల్ డీసీపీ అడ్మిన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై నేలకొండపల్లిలోని ఫంక్షన్ హాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు.ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ.. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

- రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి
- నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి
- ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ
- ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కామేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** నేడు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ,న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు,బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో

మిగతా 2 లో...

# రెండవ విడత ఎన్నికల సందర్భంగా పకడ్బందీగా చర్యలు

### అతిక్రమించిన వారిపై తగిన చర్యలు ఎస్సై కూచిపూడి జగదీష్.



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టింది. స్థానిక ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో పకడ్బంది చర్యలు చేపట్టారు వివాదాలకు తావున్న గ్రామాలలో 144 సెక్షన్ అమలు చేస్తూ ఇద్దరికంటే ఎక్కువ మంది ఒకేచోట గుమిగూడకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు . రాత్రి 8 గంటలు దాటిన తరువాత ఎటువంటి వ్యాపార వాణిజ్య దుకాణాలు తెరిచి ఉండకూడదని సూచిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని. ఈ సందర్భంగా ఎస్ఐ కూచిపూడి జగదీష్ హెచ్చరించారు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి గ్రామంలో నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొనారు . ఆంక్షలు అతిక్రమించిన వారు శిక్షార్హులే అవుతారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## మధిర అంబేద్కర్ సెంటర్ లో

# బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు

### రోడ్డుపైనే పడిగాపులు...
### ఎండ, వానలో ఇబ్బందులు



**మధిర, ప్రజాజ్యోతి:** మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మధిరకు ప్రధాన కూడలిగా ఉన్న ఈ ప్రాంతం విజయవాడ,నందిగామ, మీనవోలు ఎర్రుపాలెం, తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణిస్తుంటారు. అయితే, బస్సు కోసం ఎదురు చూసే సమయంలో కనీసం నిలబడేందుకు నీడ లేక రోడ్డుపైనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండాకాలంలో మండుతున్న ఎండకు తట్టుకోలేక, వర్షాకాలంలో తడిచిపోతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలిపారు. కొందరు ప్రయాణికులు రోడ్డు పక్కన నిలబడి బస్సు కోసం ఎదురు చూడాల్సి రావడంతో

మిగతా 2 లో...

## మధిర అంబేద్కర్ సెంటర్ లో బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ సెంటర్ చుట్టుపక్కల వ్యాపార సముదాయాలు, కార్యాలయాలు, జనసంచారం ఎక్కువగా ఉన్నప్పటికీ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. కనీస సదుపాయాలైన సీటింగ్, నీడ, లైటింగ్ తో కూడిన బస్సు షెల్టర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటేనే ప్రయాణికుల ఇబ్బందులు తీరుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## అభివృద్ధి చేసే వారిని ఆదరిద్దాం బొమ్మారెడ్డిని గెలిపిద్దాం... కామ్రేడ్ యోబు

**అఖిలపక్షాల ఆదరణలు ఉన్నాయి గెలిపే లక్ష్యం**

**చెరుకుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం**



**సత్తుపల్లి డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చెరుకుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నామినేషన్ వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, అధిష్టానం,ఎంఎల్ పార్టీ, తెలుగు దేశం,సిపిఎం, సిపిఐ, అన్ని పార్టీల ఐక్యతతో ఆయనను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు జరిపించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు తడికమల్ల యోబు మాట్లాడుతూ అభివృద్ధి చేసే వారికి ఆదరణ ఇద్దాం, అభివృద్ధి కి పట్టం కట్టాలని అన్ని పార్టీలు ఏకమై ఆయనను సర్పంచ్ అభ్యర్థిగా ఎంచుకున్నామని, గత పాలనలో అనేక పర్యాయాలు వారి మాతృమూర్తి, విజయకుమార్ రెడ్డి సర్పంచులుగా చేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధిలో ముందు ఉంచారని, స్వార్థం లేని నాయకుడిని,సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, పరిపాలన చేసిన అనుభవం వారికి ఎంతగానో ఉందని, చెరుకుపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరూ కత్తెర గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, గ్రామ అభివృద్ధికి అందరు సహాయ సహకారాలు కావాలని యోబు కోరారు. ఒక వ్యక్తిగా ఎన్నో పదవులు చేశారని, మంచి వ్యక్తి కాబట్టే అనేక పదవులు ఇచ్చారని, గ్రామ ప్రజలకు,అభివృద్ధికి ఎటువంటి ఇబ్బంది ఉండదని, అతనిని మేమందరం కలిసి ఎంచుకున్నామని తెలియజేశారు. పంచాయతీలోని ప్రతి ఒక్కరిని సలహా తీసుకొని అభివృద్ధిలో ముందు ఉంటామని, అందరూ ఆశయాలు మేరకు ఏమి చేయాలి అనేది ఒక నిర్ణయం మీదే ఉంటుందని, అభివృద్ధి చేసే వారిని ఆదరించి గెలిపించాలని కోరారు.

## బాలోత్సవ్ లో గెలుపొందిన త్రివేణి విద్యార్థులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బోడే పూడి విజ్ఞాన కేంద్రం తో 10, 11 తారీఖులతో ఖమ్మం బాలోత్సవ్" వారు నిర్వ హించిన వివిధ పోటీలలో ఆవేణి విద్యార్థులు పాల్గొని,బహుమతులు సాధించారని త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డా వీరేంద్ర చౌదరి తెలిపారు.ఉపన్యాసం. సీనియర్స్ విభాగంలో బి. హరిచందన రెండవ స్థానం, శాస్త్రీయ నృత్యం – సీనియర్స్ విభాగం లో పి. సాయి. గీతిక రెండవ స్థానం చిత్రలేఖనం సీనియర్స్ విభాగం లో టి. లోకేష్ సాయి – ప్రత్యేక బహుమతిని; గ్రూప్ సాంగ్ – సీనియర్స్ విభాగంలో నిత్సహానిని; జెస్సి; యం. నిహారిక ; యని సీహెచ్. తేజస్విని లు పాల్గొని గెలు పొందారు. గెలు పొందిన విద్యార్థులను త్రివేణికృష్ణవేణి విద్యా సంస్థల అధి పతి వై. వేంకటేశ్వర రావు రావు,సి.ఆర్.బ మురళీ కృష్ణ గారు, ప్రిన్సి పాలి పి. రాజేంద్ర ప్రసాది; కిడ్స్ ఇంచార్జి స్వప్న అకడమిక్ ఇంచార్జి యం.డి.ముస్తఫా, ఐ.ఐ.టి ఇంచార్జి నయీమ్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్,ఉపాధ్యాయినీ,ఉపాధ్యా యులు అభినందనలు తెలిపారు.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి...)

వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు,గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ,న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు.గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని,ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు,ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు యం.వి.మధుసూదన్,శ్రీలత, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి.శ్రీనివాసులు,తహసీల్దార్లు సుధాకర్, రవి కుమార్, యంపిడివో లు రవీందర్,జశ్వంత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి.. గెలిపించండి అభివృద్ధి చేస్తాను... బొడ్డు రోజాలక్ష్మి

**అభివృద్ధి చేశాము ఇంకా అభివృద్ధి చేస్తాము**

**బుగ్గపాడు సర్పంచ్ బరిలో బిఆర్ఎస్ అభ్యర్థి బొడ్డు**





**సత్తుపల్లి డిసెంబర్13 (ప్రజాజ్యోతి ):** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బుగ్గపాడు గ్రామపంచా యతీకి బొడ్డు శివబాబు సతీమణి రోజాలక్ష్మి బరిలో ఉన్నారు. శనివారం గడపగడపకు తిరుగుతూ, ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ,ఉంగరం గుర్తుపై ఓటేయండి, బుగ్గపాడును అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తాను, అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే ఎంతగానో అభివృద్ధి చేశామని, ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపిస్తే, ఇంకా మంచి అభివృద్ధి పథంలో నడిపించడానికి మా కుటుంబం, గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తామని అభ్యర్థులను వేడుకొన్నారు. గత కాలంలో పాఠశాలను కార్పొరేట్ పాఠశాలగా తీర్చిన ఘనత బి.ఆర్.ఎస్ టైం లో మనకే దక్కిందని అన్నారు. సిసి రోడ్లు, అభివృద్ధి పనులు, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ అని, ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధి చేసే వారిని ఆదరించండి,ఇంకా అభివృద్ధికి తోడ్పడండి గ్రామంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా సుపరి పాలన అందిస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచి, ఉత్తమ గ్రామపంచాయతీ దిశగా బాటలు వేస్తానని ఓటరు మహానుభావులకు తెలియజేశారు. ఓటు వేసే ముందు అభివృద్ధి చేసే వ్యక్తి ఎవరు,ఎవరి వలన గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది ఆలోచించి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసే వారిని ఎన్నుకోవాలని ఇది మన బాధ్యత అని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ మొత్తం తిరుగుతూ, గుర్తులను చూపిస్తూ, అందర్నీ పరిచయం చేసుకుంటూ,ప్రచారం చేశారు. ఆమె వెంట బి.ఆర్. ఎస్ నాయకులు,మహిళలు ఉన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి చెల్లారి మంగమ్మ ప్రచారం

**వేంసూరు :డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి చెల్లారి మంగమ్మ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థి ఈమె ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అమ్మపాలెం గ్రామ ప్రజలకు డ్రైనేజీ వ్యవస్థ పారిశుధ్యం పనులు పంచాయతీ ట్రాక్టర్ బాగు చేయడం వీధి దీపాలు వర్షాకాలం బ్లీచింగ్ పంచాయతీ సమస్యలు పంచాయతీలో ఉన్నటువంటి ప్రజలకు ఇళ్ల సమస్య ఎవరైనా పేద కుటుంబంలో మరణించినట్లయితే వారి మట్టి ఖర్చులకు, రోడ్లు ఎక్కడైతే బురదగుతున్నాయో రోడ్ల విషయం అన్ని సమస్యల పైన ప్రజలకు వివరించి నెలకి రెండు గ్రామసభలు నిర్వహించి ప్రతి ఒక్క గ్రామసభకు గ్రామ ప్రజలు భాగస్వాములు చేసి వారి యొక్క సమస్యలను తీర్చిదిద్దటానికి ముందుకు వచ్చిన శ్రీమతి చెల్లారి మంగమ్మ గారికి మెజార్టీతో గెలిపించవలసిందిగా మంగమ్మ గారు అమ్మపాలెం గ్రామ ప్రజలను కోరడం జరిగింది.



# నేతల హామీలకే పరిమితమైన లెదర్ పార్కు నిర్మాణం చేపట్టేది ఎప్పుడు.?

- దళితులకు ప్రయోజనం చేకూర్చే లెదర్‌పార్క్ గురించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలోచన చెయ్యాలి.
- ఖమ్మం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ



**మధిర ప్రజా జ్యోతి :** దళిత నిరుద్యోగ యువత కోసం లెదర్ పార్క్ నిర్మాణం తక్షణమే చేపట్టారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మడుపల్లిలో లెదర్ పార్కుకు కేటాయించిన స్థలాన్ని ఎమ్మార్పీఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ,నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఇరవై మూడేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నేతల హామీలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు లెదర్ పార్కు నిర్మాణం జరగలేదని దళితుల్ని ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.2002లో లెదర్ పార్క్ కు మడుపల్లిలో సర్వేనెంబర్ 701లో 26ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని సర్వే అనంతరం 2003 లో ప్రభుత్వం లీడ్‌క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు.ఈ పార్కు నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మకారులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్కు నిర్మాణంపై శ్రద్ధ చూపట్లేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే ఈ లెదర్‌పార్క్ గురించి ఆలోచన చేయాలన్నారు.ఎన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా చెప్పుల పరిశ్రమ మాత్రం ఏర్పాటు కాలేదని కనీసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా లెదర్ పార్కు నిర్మాణం చేపట్టాలన్నారు.133 మందితో ఏర్పాటైన సొసైటీ సభ్యుల్లో ఇప్పటికే కొంతమంది మరణించారని వెంటనే లెదర్ పార్క్ నిర్మాణం చేయపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ అయన చేశారు.ఇప్పటికే 26 ఎకరాల భూమిలో కొంత భూమి ఆక్రమణలపాలైనట్లు తెలిపారు.ప్రభుత్వంఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు గురవుతున్న లెదర్ పార్కు స్థలాన్ని సర్వే చేసి కాపాడాలని అలాగే లెదర్ పార్క్ నిర్మించి ఈ ప్రాంత చర్మకారులకు ఉపాధి కల్పించాలని సునీల్ మాదిగ భట్టి విక్రమార్కని కోరారు. ఎమ్మార్పీఎస్ మధిర మండల ఇంచార్జ్ పార్శపు ఎనోక మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎర్రుపాలెం మండల ఇంచార గట్టి గుండె కిషోర్ మాదిగ,మాదిగ యువసేన నాయకులు కూరపాటి సురేష్ మాదిగ,భాస్కర్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మధుబాబు మేనిఫెస్టో గంగారం రూపు రేఖలు మార్చుతుంది



**సత్తుపల్లి డిసెంబర్13(ప్రజా జ్యోతి ):** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో,ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన గంగారం, గ్రామపంచాయతీకి చెందిన కాకర్ల రేవతి అధిష్టానం,స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, గంగారం అభివృద్ధి ప్రదాత అయిన, మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామ ప్రజల ఆశీస్సులతో బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు కల్పించినందుకు, గ్రామ పెద్దలు నాపై నమ్మకంతో,నన్ను బలపరిచినందుకు, ఎంతో ఆనందంగా ఉందని, పెద్దల దీవెనల, ప్రజల కోసం ప్రజాసేవ చేసేందుకు నిత్యం ప్రజలతో ఉంటూ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని, మీ ఆడబిడ్డగా నన్ను గెలిపించండి. మీ అందరి ఆశీస్సులు కావాలని అన్నారు. మీ అందరూ ఆశీస్సులు తో నన్ను ఏర్పాటు చేసుకున్నందుకు చాలా గర్వంగా ఉందని, గంగారం గ్రామ పంచాయితీ బాధ్యత నాపై పెట్టినందుకు,మీ నమ్మకాన్ని కచ్చితంగా అభివృద్ధి దిశగా కొనసాగిస్తానని, మీరు చెప్పినట్లుగా, మీ అడుగుజాడల్లో నడుచుకుంటూ, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా, సమస్యలేని గంగారం గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం గ్రామ ప్రజలంతా ఒక తాటిపై ఉండి నా సేవ ద్వారా గంగారం గ్రామపంచాయతీ రుణం తీర్చుకుంటానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ఎలాం టి సమస్య అయినా తీర్చిదిద్దుతానని, పెద్దలు సలహాలతో ముందుకు నడు స్తూ,అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం ప్రజలందరూ నన్ను గెలిపించాలని, కచ్చితంగా సేవ చేస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ప్రతి ఒక్కరూ ఆశీస్సులు నాపై ఉంచి,ఆడబిడ్డగా గెలిపించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దాసరి మధుమోహన్ రెడ్డి గంగారం గ్రామం కోసం అభివృద్ధి ప్రణాళికను ఇటీవల రిలీజ్ చేయటం ఎంతో ఆనందమని, దానివలన గంగారం గ్రామం రూపురేఖలు మారి అభివృద్ధి దశలో ముందుంటుందని, ప్రజలకు కావలసింది అభివృద్ధిని, ప్రజలంతా అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించి గెలిపించాలని ప్రతి ఒక్కరిని గుర్తు చూపించు కత్తెరపై ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. గ్రామం మొత్తం కలియ తిరుగుతూ, అందరితో కలిసి మెలిసి ప్రచారం గెలుపు దిశగా ముమ్మరం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు,వార్డు సభ్యులు,అభిమానులు అధికంగా పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

- ఎర్రుపాలెం, ఎస్సై రమేష్ కుమార్




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండలంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులకు సహకరించిన మండల ప్రజలకు అదేవిధంగా రాజకీయ పక్షాలకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున కృతజ్ఞతలు డిసెంబర్ 17 వరకు కూడా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కావున గెలిచిన అభ్యర్థులకు విజయోత్సవ ర్యాలీలు గాని ఏలాంటివి అనుమతించరు ర్యాలీలకు పోలీస్ పర్మిషన్ ఉండదు మేము పోలీసు వాళ్లకు చెప్పామని ఎవరైనా డీజే యజమానులకు చెప్తే డీజే పెట్టవద్దు అలా డీజే పెడితే సీజ్ చేయబడుతుంది.వినాయక నిమజ్జనం అప్పుడు కూడా డీజే యజమానులను బైండోవర్ చేయడం జరిగింది అవి ఆరు నెలలు వరకు అమలులో ఉంటుంది కాబట్టి బాండోవర్ను కూడా ఎగ్జిక్యూట్ చేయడం జరుగుతుంది కావున గమనించగలరు .ఎలక్షన్లు గెలిచిన అభ్యర్థులు కూడా చట్టానికి సహకరించగలరు. ఎవరైనా అభ్యర్థులు ర్యాలీలు గాని ఊరేగింపులుగాని చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తాము ఎలక్షన్ కమిషన్ కూడా వారిపై చర్యలు తీసుకుంటుంది.

## సెల్ఫ్ యాక్సిడెంట్ వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

**సత్తుపల్లి డిసెంబర్13(ప్రజా జ్యోతి ):** అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం ఒక్కసారిగా చైన్ తెగిపోయి సెల్ఫ్ యాక్సిడెంట్ అయి,రోడ్డు మధ్యలో శనివారం పడిపోయాడు. మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామపంచాయతీలో గల గాంధీనగర్ కు చెందిన తాటి వెంకటేష్‌గాయాలు కావడంతో, సమాచారాన్ని 108 సిబ్బందికి తెలుపగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ,పైలెట్ రాధాకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలు పాలు అయిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి,అనంతరం 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించటంతో ప్రాణాపాస్థితి నుంచి కోరుకున్నారు. ఇలాంటి సర్వీస్ చూసిన మేనేజర్ ఆవులూర్ దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ పార్టీ శివకుమార్ 108 సిబ్బందిని అభినందించారు.



## ప్రజాభిప్రాయం మేరకే బరిలో ఉంటున్నా

- గొల్లగూడెం స్వతంత్ర అభ్యర్థి కోడూరు ఉమాదేవి..



**తల్లాడ, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్):** గ్రామ ప్రజల అభిప్రాయం మేరకే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని గొల్లగూడెం స్వతంత్ర అభ్యర్థి కోడూరు ఉమాదేవి వీర కృష్ణ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అనేక సంవత్సరాలు పాల్గొన్నానని, తెలంగాణ సాధనకు కృషి చేసినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే బరిలో ఉంటున్నానని వెల్లడించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## లక్ష్మీపురంలో జోరుగా ఇంటింటి ప్రచారం





**కల్లూరు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:** ఈనెల 17వ తారీఖున జరుగు గ్రామ పంచాయతీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన లక్ష్మీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దనేకుల. నాగేశ్వరరావు ( నాగయ్య) గెలుపు కొరకు మండల టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థి ఉంగరం గుర్తుపై ఓటు వేసి దనేకుల నాగేశ్వరావు ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హయంలో గ్రామంలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ,ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు అదేవిధంగా చెన్నూరు, లింగాల గ్రామపంచాయతీ సర్పంచులుగా పోటీ చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో కోరారు. అభ్యర్థులను గెలిపించాలని ఆయా గ్రామాల్లో ఓటర్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ఎంట్రన్స్



**సత్తుపల్లి డిసెంబర్13(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని బాలుర ప్రభుత్వ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల రెండింటిలో నవోదయ ఎంట్రన్స్ 6వ తరగతిలో అడ్మిషన్ కోసం శనివారం ఎంట్రన్స్ పరీక్ష జరిగింది. మొత్తం రెండు సెంటర్లలోనూ కలిపి 474 విద్యార్థులను కేటాయించగా 418 మంది విద్యార్థులు హాజరయ్యారు .బాలురు ప్రభుత్వ పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్ గా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు షేక్ సొందు, బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా ప్రసాద్ వ్యవహరించారు.రెండు పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు పరిశీలకులుగా వ్యవహరించారు. ప్రశాంతంగా నవోదయ ఎంట్రన్స్ ముగిసినది.